ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.10.2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1) హైదరాబాద్ లోని బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సిద్ధాంతాల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2) మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్ బాధితులకు BJP అండగా ఉంటుందని కేంద్ర మంత్రి, రాష్ట్ర BJP అధ్యక్షులు G కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

3) సింగరేణి కార్మికులకు ఈ రోజు దీపావళి బోనస్ చెల్లిస్తారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ సంస్థ సీఎండీ బలరాంను ఆదేశించారు.

4) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాలలోని ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఎల్లుండి.....27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

REVANTH REDDY ON BAPU GHAT

హైదరాబాద్ లోని బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సిద్ధాంతాల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒక మీడియా సంస్థ హైదరాబాద్ లో నిర్వహించిన సదరన్ రైజింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ , ఈ విషయం చెప్పారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ అభివృద్ధి జరుగుతుందని స్పష్టంచేశారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందని చెబుతూ, సర్దార్ పటేల్ విగ్రహం మాదిరి , బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేయనున్నట్లూ చెప్పారు. మూసీ పునరుజ్జీవాన్ని , బాపూ ఘాట్ అభివృద్ధిని BJP, BRS వ్యతిరేకిస్తున్నాయని ముఖ్యమంత్రి ఆరోపించారు. గాంధీ వారసులుగా తాము బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామనీ , దీన్ని ప్రతిపక్షాలు అడ్డుకోవాలని చూస్తున్నాయనీ రేవంత్ రెడ్డి ఆరోపించారు.

---MSL

KISHAN REDDY MOOSI DHARNA

మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్ బాధితులకు BJP అండగా ఉంటుందని కేంద్ర మంత్రి, రాష్ట్ర BJP అధ్యక్షులు G కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద BJP ఈరోజు నిర్వహీంచిన మహా ధర్నా లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మూసీ సుందరీకరణ , ప్రక్షాళన చేయాలంటే ప్రభుత్వం ముందుగా మూసీ కి రిటైనింగ్ వాల్ నిర్మించాలనీ , వివిధ ప్రాంతాల నుంచీ మూసీ లో చేరే మురుగును శుద్ధి చేయాలనీ, అండర్ గ్రౌండ్ నుంచీ డ్రైనేజీ ని నిర్మించాల ని కోరారు . మూసీ సుందరీకరణతో పాటూ, పేదల మౌలిక సదుపాయాలూ తనకు ముఖ్యమని కేంద్ర మంత్రి చెప్పారు. మూసీ

నదిలో బస్ స్టాండ్ , పలు రకాల కార్యాలయాలూ ప్రభుత్వమే నిర్మించిందనీ , పెద్ద పెద్ద కంపెనీలు భారీ కట్టడాలు నిర్మించాయని కిషన్ రెడ్డి చెప్పారు. మూసీ సుందరీకరణ-పునరుజ్జీవం పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లను కూల్చివేసే విధ్వంసకాండను BJP వ్యతిరేకిస్తోందని ఆయన చెప్పారు. కాంగ్రెసు పార్టీ ముందుగా మహిళలు, రైతులకు, యువతకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండు చేశారు. పేద ప్రజలు తమ ఇళ్ళ నిర్మాణాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, BJP అండ ఉందన్న విశ్వాసంతో ఉండాలని కిషన్ రెడ్డి మూసీ బాధితులకు హామీ ఇచ్చారు. BJP పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, పార్టీ ఇతర ప్రముఖులు పాల్గొన్న ఈ మహా ధర్నాలో పెద్ద సంఖ్యలో బాధిత కుటుంబాల సభ్యులతో పాటూ పలు ప్రజాసంఘాల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఈ మాహా ధర్నా ఈ సాయంత్రం వరకు కొనసాగుతుంది.

--MSL

GOV BCM TOUR

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో మూలవర్లకు గవర్నర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రాచలంలోని రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్మించిన తల సేమియా వార్డును గవర్నర్ ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు , పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశం అయ్యారు.

PTC BKTDM

SC NEW CJ

దేశ సర్వోన్నత న్యాయస్థానం 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10న ముగియనుంది. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును కొద్ది రోజుల క్రితం సిఫార్సు చేశారు. ఈ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా తదుపరి సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగనున్నారు.

NSD

NGKNL TOURISUM BOAT

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో కొండకోనల మధ్య కృష్ణా నదిలో రేపటి నుంచి బోటు ప్రయాణానికి పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు.... నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో ఒకేసారి 120 మంది ప్రయాణించేలా డబుల్ డెక్కర్ తరహాలో ఏసీ లాంచీని ఏర్పాటు చేశారు. కృష్ణా నదిలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు 120 కిలో మీటర్లు దూరం..... 7 గంటలపాటు లాంచీ ప్రయాణం ఉంటుందని సోమశిల లాంచీ ఇన్‌ఛార్జి తెలిపారు.

DESK

MBNR ROAD WORKS

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం లోని కొమిరెడ్డి పల్లి నుంచి హన్వాడ మండలం లోని షేక్ పల్లి వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలతో నిర్మించే బిటి రోడ్డు పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు.

STRINGER MBNR

SINGARENI BONUS

సింగరేణి బొగ్గు గని కార్మికులకు ఈ రోజు దీపావళి బోనస్ చెల్లిస్తారు. ఇందుకు అవసరమైన 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంస్థ సీఎండీ బలరాంను ఆదేశించారు. గతేడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది 50 కోట్ల రూపాయలు అధికం కావడం విశేషం. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు సుమారు 93 వేల రూపాయల 750లు అందుకోనున్నట్లు అధికారులు తెలిపారు. దీపావళి బోనస్ సంస్థలో పని చేస్తున్న దాదాపు 40 వేల మంది కార్మికులకు వర్తిస్తుంది.

DESK

NG KRNL PASUGANANA

నాగర్‌కర్నూల్ జిల్లాలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుంచి 28 వ తేదీ వరకు పశుగణన చేపడుతున్నారు. ఇందులో భాగంగా గేదెలు , ఆవులు, వంటి వివిధ రకాల

జంతువుల వివరాలు ఆన్లైన్ పోర్టల్ యాప్ లో పక్కగా నమోదు చేస్తారు. ఈ పశుగణన కొరకు 20 మంది సూపర్వైజర్లు మరియు 78 ఎన్యుమరేటర్లు నియమించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసే క్రమంలో లబ్ధిదారుల గుర్తింపు , ఆదాయం, విద్యార్హత, పాడిపశువుల వివరాలు, వాటి యజమాని వివరాలు మరియు కోళ్ళ ఫార్మ్ వివరాల , డైరీ ఫార్మ్ వివరాల కోసం కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ళకోసారి ఈ పశుగణన నిర్వహిస్తుంది.

PTC NGR KRNL

TS MPS

రాష్ట్రానికి చెందిన ముగ్గురు పార్లమెంట్ సభ్యులకు వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీల్లో చోటు లభించింది. టెక్స్‌టైల్స్ శాఖ కమిటీలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీలో మల్లు రవి , కడియం కావ్యలకు అవకాశం కల్పిస్తూ ఆయా మంత్రిత్వ శాఖలు నిన్న ఉత్తర్వులు జారీ చేశాయి. కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీకి చైర్మన్‌గా ఆ శాఖ మంత్రి గిరిరాజు సింగ్ వ్యవహరించనుండగా, సభ్యునిగా చామలకు అవకాశం దక్కింది. కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ సంప్రదింపుల కమిటీలో మల్లు రవి , డాక్టర్ కడి యం కావ్యలకు చోటు దక్కింది. ఈ కమిటీకి కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

DESK

MANN KI BATH

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాలలోని ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఎల్లుండి .....27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ప్రతి నెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో ఇది 115వ ఎపిసోడ్. కాగా , ఈ కార్యక్రమానికి ప్రజలు తమ ఆలోచనలు, సూచనలను టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800 ద్వారా పంపించవచ్చు. ప్రజలు తమ సలహాలు , సూచనలను నరేంద్ర మోదీ యాప్ లేదా MyGov ఓపెన్ ఫోరమ్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా పంపించవచ్చు. ఆదివారం ఉదయం ప్రధాన మంత్రి హిందీ ప్రసంగం అయిన వెంటనే తెలుగు అనువాదాన్ని శ్రోతలు వినవచ్చు. మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం తిరిగి ఆదివారం రాత్రి 8 గంటలకు పునఃప్రసారం అవుతుంది

NSD

ASFBD DANDAARI

ఆదివాసీలకు అతిపెద్ద పండుగ అయిన దండారి ఉత్సవాలు ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన గూడే లలో ప్రారంభమయ్యాయి. గోండు గుడేల్లో గిరిజనుల జీవనశైలిని దండారి గుస్సాడీ ఉత్సవాలు ప్రతిబింబిస్తాయి. విచిత్ర వేషధారణతో .....అద్భుతమైన పద్ధతులతో వారు చేసే పూజలు, ఏర్పాట్లు వారి సాంప్రదాయాలను పరిచయం చేస్తాయి. దండారి పండుగ కోసం ప్రభుత్వం ప్రతి దండారి కి ఏటా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తోంది.

PTC ASFBD

KALESWARAM PC GHOS COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ , అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావే నిర్ణయం తీసుకున్నారని నీటిపారుదల శాఖ రామగుండం మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నల్లా వెంకటేశ్వర్లు చెప్పారు. ఆయన నిన్న జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ ముందు విచారణకు హాజరై ఈ మేరకు వివరణ ఇచ్చారు. తొలి విడతలో ఆయనకు 71 ప్రశ్నలు వేసిన కమిషన్.. తాజాగా రెండో విడతలో ఏకంగా 128 ప్రశ్నలు అడిగి వాటిక సమాధానాలు రాబట్టింది. కాగా ఈరోజు కూడా PC ఘోష్ కమీషన్ వెంకటేశ్వర్లును క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తోంది.

DESK